క్లుప్తంగా

సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ



పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ భవాని, వీసీలు నైరుతిరెడ్డి, మైమూన్

గుంతకల్లుటౌన్: పట్టణంలోని 24వ వార్డులో(రూ.9.9 లక్షలు)సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్ భూమి పూజ చేశారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. పనుల్లో నాణ్యత పాటించి, నిర్దీత వ్యవధిలోగా పనులు పూర్తి చేయించాలని వారు అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎంఈ గురప్పయాదవ్, డీఈ రామ్మూర్తి, టీపీఎస్ అబ్దుల్‌సత్తార్, నూర్‌నిజామి, ప్రసాద్ పాల్గొన్నారు.

శ్మశానవాటికల్లో పారిశుధ్య పనులు చేపట్టండి



శ్మశానవాటికలో పనులపై సిబ్బందితో చర్చిస్తున్న కమిషనర్ మల్లికార్జున

గుంతకల్లుటౌన్: మహాలయ అమావాస్య సందర్భంగా పట్టణంలోని హిందూ శ్మశాన వాటికల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేయించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు సూచించారు. గురువారం వాల్మీకినగర్‌లోని శ్మశానవాటికను పరిశీలించారు. శ్మశానవాటికల్లో పెరిగిన కంపచెట్లు, పిచ్చిమొక్కలను జేసీబీ ద్వారా తొలగించాలని అధికారులకు తెలిపారు. ఎంఈ గురప్పయాదవ్, డీఈ హేమచంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు పీఎస్.మస్తాన్, ఉడదాల మస్తాన్ పాల్గొన్నారు.

మట్కా బీటర్ల అరెస్టు

తాడిపత్రి అర్బన్: పట్టణంలో వివిధ ప్రాంతాల్లో మట్కా నిర్వహిస్తున్న ఏడుగురు మట్కా బీటర్లను అరెస్టు చేశారు. అర్బన్ సీఐ హమీద్‌ఖాన్, సిబ్బంది పక్కా సమాచారం మేరకు గురువారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా పోరాటకాలనీకి చెందిన రామాంజులరెడ్డి, భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన తబ్జుల సుబ్బరాయుడు, నంద్యాల రోడ్డుకు చెందిన తుమ్మల నారాయణస్వామి, తూర్పు పాలెంకు చెందిన శీలం సుంకన్న, విజయనగర్‌కాలనీకి చెందిన రాఘవేంద్ర, పీర్లమాన్యానికి చెందిన సుకన్య, దూదేకుల కుళ్లాయమ్మను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.20,480 నగదుతో పాటు 120 మద్యం క్వార్టర్ బాటిళ్లు, మట్కా చీటలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

హజరత్ సయ్యద్ బాషా ఉరుసు ప్రారంభం




హజరత్ సయ్యద్ బాషా దర్గా

గుత్తి: స్థానిక కోట వీధిలో హజరత్ సయ్యద్ బాషా ఉరుసు గురువారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు ఉరుసు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హిందూ-ముస్లింల ఐక్యతకు చిహ్నంగా ఉరుసు జరుగుతుందన్నారు.

నేడు ఆరోగ్య సురక్ష శిబిరాలు

శింగనమల: బుక్కరాయసముద్రం మండలం బుక్కరాయసముద్రం-3, గార్లదిన్నె మండలం కల్లూరు-1, నార్పల మండలం గంగసపల్లి, పుట్లూరు మండలం అరకటివేముల, యల్లనూరు మండలం చిలమకూరు సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించనున్నారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

మోసగాళ్ల ఉచ్చులో పడొద్దు



అవగాహన కల్పిస్తున్న అర్బన్ సీఐ హమీద్‌ఖాన్

తాడిపత్రి అర్బన్: స్మార్ట్ ఫోన్ల వినియోగం పెరిగిపోవడంతో సైబర్ మోసాలు జరుగుతున్నాయని, మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని అర్బన్ సీఐ హమీద్‌ఖాన్ సూచించారు. గురువారం పట్టణంలోని ఎద్దులగేరీ, నాగులకట్ట వీధిలో మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ తాత్కాలిక ఆనందాల కోసం ప్రలోభాలకు, ఆకర్షణలకు గురై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. వార్డు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి , వై.వెంకటరామిరెడ్డి



పెద్దవడుగూరు : రోగులతో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



మెడికల్ రిపోర్ట్‌లను అందిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని

పెద్దవడుగూరు : ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. రావులుడికి గ్రామంలోని చెన్నమ్మతల్లి ఆలయ ఆవరణలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు పైసా ఖర్చు లేకుండా గ్రామాల్లోనే వైద్యం అందించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారన్నారు. ఆరోగ్య సమస్య లున్న వారు శిబిరానికి హాజరుకావాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెద్దవడుగూరు, క్రిష్టిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు అమర్‌నాథ్, శ్రీనివాసులరెడ్డి 321 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. తహసీల్దార్ నాగభూషణ, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో భరోసా

గుంతకల్లుటౌన్: సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి చేపట్టినజగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో పేదల ఆరోగ్యానికి భరోసా లభిస్తోందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. గురువారం అంబేడ్కర్‌నగర్‌లోని డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజలకు బీపీ,షుగర్, ఈసీజీ, కంటి వైద్యపరీక్షలతో పాటు చిన్నపిల్లలు, స్త్రీ, జనరల్ మెడిసిన్ తదితర స్పెషలిస్టు వైద్యులు 3, 4, 5, 6, 7, 8, 9 వార్డులకు చెందిన ప్రజలకు వైద్యసేవలందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో సీఎం వైఎస్.జగన్ ఆరోగ్య సురక్ష ద్వారా పైసా ఖర్చులేకుండా వైద్య సేవలందిస్తున్నారన్నారు. హెల్త్ క్యాంప్‌ల నిర్వహణ ద్వారా గుర్తింపబడిన దీర్ఘకాలిక, అత్యవసర శస్త్ర చికిత్సలను ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్య సేవలందించడమే కార్యక్రమ లక్ష్యమని పేర్కొన్నారు. వైద్యపరీక్షలు చేయించుకున్న వారందరికీ మెడికల్ రిపోర్ట్‌లను ఆయన అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్.భవాని, వైస్ చైర్‌పర్సన్ మైమూన్, కమిషనర్ మల్లికార్జున, కౌన్సిలర్లు జింకల సుజాత, చెన్నమ్మ, భాస్కర్, లింగన్న, గంగమ్మ, రంగన్న, మాజీ చైర్మన్ రామాంజినేయులు, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి, డాక్టర్ శివాని, డాక్టర్ రఘునందన్, డాక్టర్ స్వాతి, డాక్టర్ సంజీవ్ పాల్గొన్నారు.

పుట్లూరు: కుమ్మనమల సచివాలయ పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యులు 209 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఎంపీడీఓ యోగానందరెడ్డి, సర్పంచ్ కాటెం శ్రీదేవి, ఎంపీటీసీ లక్ష్మిరంగమ్మ, డాక్టర్ హిమబిందు పాల్గొన్నారు.

యాడికి: నగరూరులో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. డాక్టర్లు అప్పయ్య, శ్రీరామ్ కుమార్ దాదాపు 300 మందికి వైద్య సేవలు అందించారు. తహసీల్దార్ అలెగ్జాండర్, మండల ప్రత్యేకాధికారి అన్నాదొర, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, సర్పంచులు భోగాతి రుక్మాందరెడ్డి, సంజీవరాయుడు పాల్గొన్నారు.

గార్లదిన్నె: మర్తాడు-2 గ్రామ సచివాలయ పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. చిన్నల పిల్లల స్పెషల్ డాక్టర్ శంకరనారాయణ, ఎముకల డాక్టర్ మధన్, పీహెచ్‌సీ డాక్టర్లు హానీసా, దిలీప్‌కుమార్ 205 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సర్పంచు వరలక్ష్మి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్: ఆలూరులో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యులు లావణ్య సుకన్య, ప్రభాకర్‌నాయుడు రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ సరస్వతి, సర్పంచ్ కుమ్మర సుబ్బయ్య, తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ రంగారావు పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: స్థానిక టైలర్స్‌కాలనీలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కమిషనర్ జి.రవి, డీఈ వెంకట సుబ్బయ్య, టీపీఓ సతీష్, మున్సిపల్ మేనేజర్ చాంద్ తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు: పెద్దమల్లేపల్లి సచివాలయం వద్ద గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు విష్ణు వర్ధన్, లోకేష్, సాయినాగశ్రీ, శివసాయి రోగులకు పరీక్షించి మందులు అందించారు. సర్పంచులు విజయలక్ష్మి, రామాంజులరెడ్డి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, ఎంపీడీఓ వీరరాజు పాల్గొన్నారు.

నార్పల: దుగుమర్రి గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యాధికారులు మహేంద్ర,ప్రవీణ్ 298 మందికి పరీక్షలు చేసి మందులు అందించారు. సర్పంచు శివలక్ష్మి,ఎంపీటీసీ శారద పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: చెన్నంపల్లి గ్రామంలో గురువారం సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు 402 మందికి వైద్య సేవలు అందించారు. ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, ఎంపీడీఓ తేజోత్స్న పాల్గొన్నారు.

పామిడి: ఖాదర్‌పేట గ్రామంలో గురువారం సర్పంచ్ కే సుశీలమ్మ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. పర్యవేక్షణాధికారి డాక్టర్ సుధాకర్, ఎద్దులపల్లి వైద్యాధికారి అనిల్‌కుమార్ 283 మందిని రోగులను పరీక్షించి మందులు అందించారు. ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, మండల స్పెషలాఫీసర్ అప్పాజీరావు, ఈఓఆర్డీ బీవీ శశికళ పాల్గొన్నారు.

శింగనమల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు రక్షగా నిలిచిందని రాష్ట్ర నాటక అకాడమి చైర్‌పర్సన్ ప్రమీల అన్నారు. గురువారం వెస్ట్ నరసాపురం సచివాలయంలో సర్పంచ్ వెంకట్రాముడు అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్. ఫిర్దోస్, డాక్టర్.సుశాంత్, డాక్టర్.సాయి సృజన్‌రెడ్డి, డాక్టర్. టిప్పు హుసేన్ దాదాపు 390 మందికి వైద్య పరీక్షలు చేశారు. తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీడీఓ నిర్మలా కుమారి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్ పర్సన్ మూడ్ గీత పాల్గొన్నారు.

గుత్తి రూరల్: మండలంలోని జక్కలచెరువు గ్రామంలో గురువారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యులు సందీప్ యాదవ్, దేవేంద్ర నాయక్ రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ శివాజీ రెడ్డి, వైద్య సిబ్బంది జఫ్రుల్లా, రామకృష్ణ పాల్గొన్నారు.



గుత్తి రూరల్ : జక్కలచెరువులో పరీక్షలు చేస్తున్న వైద్యులు



నార్పల: దుగుమర్రిలో వైద్య పరీక్షల కోసం వచ్చిన ప్రజలు

నేడు'వై ఏపీ నీడ్స్ జగన్'

గుంతకల్లుటౌన్: స్థానిక బీరప్పగుడి కల్యాణమండపంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంపై సమావేశం జరగనుంది. ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారు. కార్యక్రమానికి గుంతకల్లు పట్టణ, మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీశ్రేణులు హాజరుకావాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి.

ఈ-కేవైసీ చేయించుకోండి

శింగనమల: మండలంలో పంట నమోదు చేయించిన రైతులు , ఈనెల 8లోపు ఈ-కేవైసీ చేయించుకోవాలని ఏఓ అన్వేష్ గురువారం కోరారు. మండలంలో 21,212 ఎకరాల్లో 7122 మంది రైతులు పంట నమోదు చేయించారన్నారు. అందులో 1,798 మంది మాత్రమే ఈ-కేవైసీ చేయించారని తెలిపారు.

ఉద్యాన శాఖ డీడీ క్షేత్ర పర్యటన



చుక్కలూరులో కోల్డ్‌స్టోరేజీని పరిశీలిస్తున్న ఉద్యానశాఖ డీడీ శ్రీనివాసులు

తాడిపత్రి: ఉద్యానశాఖ డీడీ శ్రీనివాసులు గురువారం మండలంలో క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా చుక్కలూరు గ్రామం వద్ద ఉన్న కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు. నియోజకవర్గంలోని పలు మండలాల్లో గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యాన శాఖ ఏడీ నరసింహారావు, తాడిపత్రి ఉద్యాన అధికారి ఉమాదేవి పాల్గొన్నారు.

టౌన్ బ్యాంక్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

గుత్తి: స్థానిక కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్‌లో గురువారం ఎన్నికల అధికారి బండి సత్యనారాయణ రెడ్డి బ్యాంకు ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. 25న నామినేషన్ స్వీకరణ, 26న స్క్రూట్నీ(పరిశీలన), 27న ఉప సంహరణ, నవంబర్ 5న పోలింగ్ , అదే రోజు కౌంటింగ్ ఉంటాయని తెలిపారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు అబ్దుల్ జిలాన్, ఉపాధ్యక్షులు కృష్ణ, ఎంపీ మహేష్ కుమార్, సీఈఓ మహేశ్వర ప్రసాద్, డైరెక్టర్లు వీరన్న, మాబు, బాబు, వెంకటేష్(హోటల్ వెంకీ), రాము పాల్గొన్నారు.

చెట్ల నరికివేత సంస్కృతికి స్వస్తి చెప్పండి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి
- బాధిత రైతుకు రూ.50 వేల ఆర్థిక సాయం



రైతుకు రూ.50 వేలు నగదు అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

యాడికి: పచ్చనిచెట్లు నరికివేసే సంస్కృతిని స్వస్తి చెప్పాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం లక్షుంపల్లెలో వైఎస్సార్‌సీపీకి చెందిన కుమార్ అనే రైతుకు చెందిన అరటి చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికివేసిన సంగతి విదితమే. గురువారం ఉదయం ఎమ్మెల్యే లక్షుంపల్లెకు వెళ్లి అరటితోటను పరిశీలించి రైతుకు రూ. 50 వేల నగదు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి గొడవలకు పోకుండా తన పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్న కుమార్ అరటిచెట్లను నరికి వేయటం హీనమైన చర్య అన్నారు. కుమార్‌ను ఆర్థికంగా దెబ్బతీయాలనే ఉద్దేశంతో చేతికొచ్చిన అరటి చెట్లను ధ్వంసం చేయడం మంచిది కాదన్నారు. దోషులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను ఆదేశించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, లక్షుంపల్లె, తూట్రాళ్లపల్లె సర్పంచులు పద్మనాభరెడ్డి, సంజీవరాయుడు, నాయకులు కిరణ్‌కుమార్ రెడ్డి, జి. జయరామిరెడ్డి, కొట్టే జయరామిరెడ్డి, బలరాముడు, విజయ్, నాగేష్, రంగనాయకులు రెడ్డి, శివకేశవరెడ్డి, జలదుర్గం రామాంజనేయులు, యాడికి సీఐ శంకర్ రెడ్డి, ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

పేదలగుండెల్లో జగనన్న సుస్థిరస్థానం



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

పెద్దపప్పూరు: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు, యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నరసాపురం, వెంగంపేట, జోడి ధర్మాపురం గ్రామాల్లో ఆయన పర్యటించి గ్రామస్తులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఆర్‌జీఎస్ రాష్ట్రకౌన్సిల్ సభ్యుడు వేమనాథ రెడ్డి, ఎంపీపీ వెంకటరామిరెడ్డి (రామయ్య) వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముచ్చుకోట అమర్ నాథరెడ్డి, సీనియర్ నాయకుడు నామనాంకపల్లి రఘునాథరెడ్డి, ఎంపీటీసీ పప్పక శంకరయ్య, రామాంజులరెడ్డి, రామచంద్ర (కాశీ) పాల్గొన్నారు.

వృద్ధుడి ఆత్మహత్యాయత్నం

గుత్తి రూరల్: అబ్బేదొడ్డిలో ఓ వద్ధుడు గురువారం ఆత్మహత్యకు యత్నించాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు..గ్రామానికి చెందిన ఓబులయ్య కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పలు ఆస్పత్రుల్లో చికిత్స తీసుకున్నా వ్యాధులు నయం కాలేదు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆయన ఇంట్లో ఎవరూ లేని సమయంలో విషపు గుళికలు మింగాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న అతడిని కుటుంబ సభ్యులు వెంటనే గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు అనంతపురం తీసుకెళ్లారు.

భూసమస్యల పరిష్కారమే రీసర్వే లక్ష్యం



రీసర్వే కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి అర్బన్: భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు- భూరక్ష కార్యక్రమం చేపట్టారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. గురువారం తన నివాసంలో ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ జి.రవితో కలిసి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రీ సర్వేతో దశాబ్దాల తరబడి నెలకొన్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. సర్వేను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దాదాపు 100 ఏళ్ల తర్వాత సర్వే జరుగుతోందని, పకడ్బందీగా పని పూర్తి చేయాలన్నారు. సచివాలయ కార్యదర్శులు, సర్వేయర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: ఈఎస్ఐ హెల్త్‌కార్డులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఔట్ సోర్సింగ్ సిబ్బందికి సూచించారు. గురువారం తన నివాసంలో మున్సిపల్ కమిషనర్ జి.రవితో కలిసి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈఎస్ఐ కార్డుతో అనారోగ్యం, ప్రసూతి, వైకల్యం తదితర వాటి నుంచి ఆర్థిక రక్షణ లభిస్తుందన్నారు. మున్సిపల్ మేనేజర్ చాంద్‌బాషా, ఎన్ఎంఆర్ జేసీ సూర్యనారాయణరెడ్డి, సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అవినీతి రహిత పాలన

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



ముకుందాపురంలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

గార్లదిన్నె: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అవినీతి రహిత పాలన సాగుతోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలిసి యర్రగుంట్ల, ముకుందాపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు అన్ని రకాలుగా మేలు చేకూర్చామన్నారు. శింగనమల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. అవినీతి రహిత పాలన అందించడమే కాకుండా ప్రజలందరికీ తోడుగా నిలుస్తున్న జగనన్నకు బాసటగా నిలవాలన్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే తమ దృష్టికి తీసుకొస్తే అందేలా చూస్తామన్నారు. తమ ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరుటి సమస్య పరిష్కారం వంటి సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, అనంతపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, సర్పంచు హిమకుమారి, ఎంపీపీ వెంకటనారాయణ, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, పాలి ఏకరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరంధామ, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు లక్ష్మి నారాయణ,తహసీల్దార్ ఉషారాణి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటలక్ష్మి, ఎంఈఓ చంద్రనాయక్, నాయకులు రుషీశ్వర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, శివారెడ్డి, మహానందిరెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు రెడ్డిపల్లిలో 'ఆలూరు' పర్యటన

బుక్కరాయసముద్రం: రెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంకే నరేష్ తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

యల్లనూరు: మండలంలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పుట్లూరు సీఐ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. గురువారం యల్లనూరు పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు. రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని ఏఎస్ఐ సంపత్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్‌కు సూచించారు.

సిరాలజీ పరీక్ష కేంద్రం ప్రారంభం



సిరాలజీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వర రావు

అనంతపురం మెడికల్: ప్రభుత్వ సర్వజనాస్పత్రిలోని క్యాజువాలిటీపై ఫ్లోర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సిరాలజీ సెంటర్‌ను సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వర రావు గురువారం ప్రారంభించారు. అనంతరం సూపరింటెండెంట్ మీడియాతో మాట్లాడారు. గతంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో సిరాలజీకి సంబంధించిన హెచ్ఐవీ, హెపటైటీస్ బీ, సీ, డెంగీ, టైఫాయిడ్, రొమటైట్ ఆర్థరైటీస్ తదితర పరీక్షలు చేసేవారన్నారు. ఇప్పుడు సర్వజనాస్పత్రిలోనే ఆ సదుపాయాన్ని కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ హేమలత, అసిస్టెంట్ ఆర్ఎంఓ డాక్టర్ అభిషేక్, మైక్రో బయాలజీ హెచ్ఓడీ డాక్టర్ శాంతి రెడ్డి, వైద్యులు డాక్టర్ హైమావతి, డాక్టర్ సరోజ, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ఆదిరెడ్డి పరదేశీనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆడిట్

అనంతపురం సిటీ: జిల్లా పంచాయతీరాజ్ శాఖలో మూడు రోజులుగా కొనసాగిన ఆడిటింగ్ గురువారం ముగిసింగి. విజయవాడలోని ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) కార్యాలయానికి చెందిన మురళీధర్ రావు (డీఈఈ), శ్రీనివాసరెడ్డి (ఏఈఈ), శ్రీనివాసరావు (ఎన్‌టీపీఏ), మోషెష్ బాబు (సూపరింటెండెంట్) బృందం ఉమ్మడి జిల్లాల్లోని ఎస్ఈ కార్యాలయాల్లో ఆడిటింగ్ నిర్వహించారు.

రేపు హనుమాన్ శౌర్య జాగరణ యాత్ర

తాడిపత్రి అర్బన్: పట్టణంలో శనివారం ఉదయం 9గంటలకు స్థానిక అభయాంజనేయస్వామి విగ్రహం వద్ద నుంచి హనుమాన్ శౌర్య జాగారణ యాత్ర ప్రారంభించనున్నట్లు వీహెచ్‌పీ నాయకులు హనుమంతరెడ్డి, సాంబశివారెడ్డి తెలిపారు. మెయిన్‌బజార్ మీదుగా గాంధీకట్ట సర్కిల్, యల్లనూరు రోడ్డు సర్కిల్,క్రిష్ణాపురం జీరో రోడ్డు మీదుగా సంజీవనగర్‌లోని గాయత్రీ ఆలయం వద్దకు యాత్ర చేరుకుంటుందన్నారు. పట్టణ ప్రజలు యాత్రలో పాల్గొనాలని కోరారు.

'వందేభారత్'ను గుంతకల్లు మీదుగా నడపాలి

గుంతకల్లు: గుంతకల్లు జంక్షన్ మీదుగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను నడపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డీ.జగదీష్ విజ్ఞప్తి చేశారు. గురువారం డీఆర్ఎం మనీష్ అగర్వాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ కేంద్రమైన గుంతకల్లు మీదుగా కాచిగూడ-బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను మళ్లించకపోవడం దారుణమన్నారు. కరోనా సమయంలో రద్దు చేసిన బెంగుళూరు-విజయవాడ ప్యాసింజర్‌ను పునరుద్ధరించడంతోపాటు సికింద్రాబాద్-కర్నూలు సిటీ(తుంగభద్ర ఎక్స్‌ప్రెస్) రైలును గుంతకల్లు వరకు పొడిగించాలన్నారు. సీపీఐ నాయకులు ఎం.వీరభద్రస్వామి, మహేష్, గోపీనాథ్, రాముఠాయల్ తదితరులు పాల్గొన్నారు.